# మనం నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం । 7 । ఆగష్టు । 2023 । పేజీలు : 6


## హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 5కొత్త గ్రామపంచాయితీల ఏర్పాటు



**హుజూర్‌నగర్,ఆగస్టు6,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మరో 5కొత్త గ్రామపంచాయితీలను ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ ఆదివారం ఉత్తర్వుల జీవోను జారీ చేసింది. 500జనాబ దాటిన ప్రతితండా, గ్రామాలను గ్రామపంచాయితీలుగా గుర్తిస్తున్న తెలంగాణ ప్రభుత్వం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఆవకాశం ఉన్న 5 గ్రామాలను గ్రామపంచాయితీలుగా గుర్తించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రభుత్వానికి సంబంధిత శాఖను కొరగా తక్షణమే స్పందించిన ప్రభుత్వం 5నూతన గ్రామపంచాయితీలకు ఆమోదం తెలుపుతూ జీవో జారీ చేసింది. 1. కొండాయిగూడెం, 2 లాల్‌లక్ష్మీపురం, 3 జానాలదిన్న, 4, దుబ్బతండా, 5 జగ్గుతండాలు గ్రామపంచాయితీలుగా గుర్తించబడ్డాయి. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో 5గ్రామపంచాయితీలుగా ఏర్పడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు





**సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్:** తొలి, మలి దశ ఉద్యమ కారుడు తెలంగాణ జాతిపిత ప్రో. జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలలో, పట్టణంలోని వార్డులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి కిరణ్, డిపిఓ యాదయ్య, డిఎఓ రామారావునాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలగిరిలో** తెలంగాణ రూపకర్త ప్రో. జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం మండల పరిషత్‌తో పాటు మున్సిపల్ కార్యాలయంలో ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, జడ్పీటిసి దూపాటి అంజలి, పాలక మండలి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్‌లు బత్తుల శ్రీనివాస్, సరిత, శ్రీలత, బుచ్చిబాబు, బిల్ కలెక్టర్‌లు, శిల్పిక, రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో:** జిల్లా పోలీస్ కార్యలయంలో ఆచార్య ప్రో. కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడులకను ఆదివారం డీఎస్పీలు నాగభూషణం, రవి, ప్రకాశ్ లు ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజల గుండెల్లో శ్వాస్వతంగా నిలిచిపోయే మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్అని తన జీవితం మొత్తం పోరాట మేనని నేటి యువతకు జయశంకర్ జీవితం ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమంలో సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, రూరల్ పట్టణ సిఐలు రాజశేఖర్, ఆశోక్‌రెడ్డి, ఆర్ఐ నారాయణరాజు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

పేట మున్సిపాలిటీలో: స్థానిక మున్సిపాలిటీ కార్యలయంలో చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ తెలంగాణ ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ నిస్వార్థమైన సేవ చేశారని, దీంతోపాటు రాష్ట్రం ఎందుకు ప్రత్యేక రాష్టంగా ఏర్పాడలో అర్థమయ్యే విధంగా అప్పటి కేంద్ర ప్రభుత్వానికి ఇక్కడి ప్రజలు వివక్షకు గురి అవుతున్న నిధులు, నియమాకాలు, నీళ్లు, ఆంధ్ర రాష్ట్రానికి ఎలా తరలివెళుతుందో పుస్తక రూపంలో ప్రచురించి, ఉద్యమ పోరాటానికి ఊపిరి పోశాడని, తన జీవితం మొత్తం రాష్ట్ర సాధనకే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్‌లు శ్రీనివాస్ గౌడ్, భరత్‌మహజన్, యాదగిరి, లక్ష్మీకాంతమ్మ, బిఆర్ఎస్ నాయకులు

2లో...

## అర్హులందరికి రేషన్‌కార్డులు, పింఛన్లు: పటేల్



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 28వ వార్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కాంగ్రెస్ హయంలో ప్రభుత్వం 20వేల పక్క గహాలను పేదలకు అందజేశామని, ప్రస్తుత ప్రభుత్వం ఎన్ని ఇండ్లను పంపిణి చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులందరికి రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తామని, భూమిలేని నిరుపేదలకు రూ. 12వేలు సంవత్సరానికి ఇస్తామని, మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ఉద్యోగాలను ఇస్తామన్నారు. నియోజకవర్గ కేంద్రమైన సూర్యాపేట పట్టణంలో అన్ని వార్డులలో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయానని, తద్వారా ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోంటున్నారని తెలిపారు. గతంలో ఇక్కడ అవినీతీ అధికారి కమిషనర్‌గా పని చేసిన అధికారి బదిలీపై వెళితే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి తిరిగి ఇక్కడికి తీసుకోచ్చాడని, ప్రతి పనిలో 30 శాతం కమిషన్ దండుకుంటున్నాడని ఆరోపించారు. రూ. 7వేల కోట్లతో అభివృద్ధి చేశానని చెప్పుకునే మంత్రి, ఆ నిధులతో నియోజకవర్గం పురోగతి సాధించింద లేక మంత్రి అనుచరుల అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షఫిఉల్లా, శనగాని రాంబాబు, ఫరూక్, రమేష్‌నాయుడు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలి: అదనపు కలెక్టర్




**సూర్యాపేట ఆగస్టు 06 మనం ప్రతినిధి:** అధికారులు జిల్లాలోని మండలాలు, గ్రామాలలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధుల(జడ్పీటిసి, ఎంపిపి, సర్పంచ్‌లకు)కు తప్పకుండా సమాచారం ఇవ్వాలని అధనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీటిసి, ఎంపిపిలు మాట్లాడుతూ....... అధికారులు తమకు ఏలాంటి సమాచారాన్ని ఇవ్వకుండానే ప్రభుత్వ సంబంధిత పనులను చేస్తున్నారని, ఏదైనా సమాచారం కొరకు ఫోన్ చేసిన పట్టించుకోవడంలేదన్నారు. మేళ్ల చెరువు, మఠంపల్లి, పాలకీడు, చింతలపాలెంలలోని ప్రభుత్వ విద్యాసంస్థలను డిఈఓ ఏనాడు పర్యవేక్షించలేదని, ఎందుకు పర్యవేక్షించడంలేదో సమాధానం ఇవ్వాలని, ఇక్కడి కొన్ని ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో టీచర్ల కొరత ఉండటంతో పేద విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు అధిక మొత్తంలో ఫీజులు చెల్లించి మరి పంపుతున్నారని, పాలకీడు మండలంలో పది పాఠశాలలు మూతబడ్డాయని, 22 మంది టీచర్లు లేకపోవడంతో పాఠశాలలు ముతబడ్డాయని, మఠంపల్లి మండలంలోని అచ్యతండాలో టీచర్లు లేక..

2లో...

# కాంగ్రెస్ అధికారంలోకి రావడంఖాయం

**తిరుమలగిరి ఆగస్టు 06 మనం న్యూస్:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ నాయకులు బాషపంగు భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... ప్రజలు బిఆర్ఎస్ పార్టీ పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి 65 నుండి 70 సీట్లతో విజయఢంకా మోగిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దాలన్ని హస్తం పార్టీ అధికారంలోకి రాగానే తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ నిరుద్యోగ భృతి, పెన్షన్ పెంపు, నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండి పోలీస్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని నిజాలు మాట్లాడితే కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గంలో ఎవరికి టికెట్ కేటాయించిన అభ్యర్థి గెలుపుకోసం సమన్వయంతో పని చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పత్తేపురం విజయ్, ఆ పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



చంద్రు నాయక్, నాగరాజు, డీఈ సత్యరావు, శానిటరి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఎస్ ప్రసాద్, గౌస్, సురేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

**తుంగతుర్తి:** ప్రొఫెసర్ జయశంకర్‌సార్ జయంతి వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని గ్రంథాలయంలో చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధంతకర్త, పితమహులు ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్‌నాయకులు తాటికొండ సీతయ్య, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, రంగారావు, వెంకటేశ్వర్లు, యాకునాయక్, సాయిలు, వెంకటనారాయణ, పరమేష్, జలేందర్, ఎల్లయ్య, శ్రీను, మల్లేష్, వెంకన్న, కృష్ణ, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొ. జయశంకర్ జీవితం తెలంగాణకే అంకితం



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్:** ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితం మొత్తం తెలంగాణ రాష్ట్రసాధనకే అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని రాజ్య సభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. ఆదివారం డీల్లీలోని తెలంగాణ భవన్‌లో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... జయశంకర్ లాంటి మహోన్నత వ్యక్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ లైబ్రరీ చైర్మన్ ఆయచితం శ్రీధర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్, 26వ కౌన్సిలర్ నిమ్మల స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకునికి చేయూతగా తోటి సహచరులు



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని పలు కాలేజీలలో తెలుగు అధ్యాపకుడిగా పని చేసిన సలీమ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఇది తె లిసిన వివిధ ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్, డీగ్రీ కళాశాలలో పని చేస్తున్న తోటి అధ్యాపకులు ఆదివారం ఆయన కుటుంబ సభ్యులకు రూ. 65వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తండ రమేష్, గంజికుంట్ల గోపీనాథ్, గుండాల శ్రీనివాస్, నాగేశ్వరరావు, లింగయ్య, విజయకర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలి: అధనపు కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు పాఠశాలకు రావడంలేదని, అల్లిపురం పాఠశాలలో లెక్కల ఉపాధ్యాయుడు పురుషోత్తం విద్యార్థులను కులంపేరుతో దూషిస్తున్నారని, హుజూర్‌నగర్ పాఠశాలలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలో విద్యార్థుల నుండి పాఠ్యపుస్తకాలకు రూ.6000 లు వసూలు చేస్తున్నారని డిఈఓకు ఈ విషయాలపై ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని, అన్ని వసతులతో ప్రభుత్వం విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తుంటే జిల్లా, మండల విద్యాధికారులు మాత్రం నిద్రవస్థలో ఉంటున్నారని పేర్కొన్నారు. మిషన్ భగీరథలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలను ఇవ్వడంలేదని, కాంట్రాక్టర్లకు ఎక్కువ మొత్తంలో డబ్బులు వస్తున్న ఆ స్థాయిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావడంలేదని, వారి కష్టాన్ని దోపిడి చేస్తున్నారని, సమానపనికి సమాన వేతనం కల్పించాలని పేర్కొన్నారు. దీంతో పాటుగా గొర్రెల పంపిణి కార్యక్రమానికి సంబంధించి అధికారులు తమకు సమాచారం ఇవ్వడంలేదని, అంతేకాకుండా గురుకులాల్లో జరిగే ఎటువంటి కార్యక్రమానికి తమకు సమాచారం ఉండటంలేదని, ఇందులోని నాన్ టీచింగ్ పోస్టుల ఖాళీలను వారి ఇష్టాను సారంగా డబ్బులను తీసుకుని ఇస్తున్నారని ఆరోపించారు. డీఈఓ సైతం ప్రైవేటు పాఠశాలల నుండి అధిక మొత్తంలో డబ్బును వసూలు చేస్తు వారు చేసే అక్రమాలకు వంతపాడుతున్నారని ఆరోపించారు. బస్టాండ్, దేవాలయాలు, నివాసాల వద్ద వైన్ షాపులు లేకుండా చూడాలని, ఇప్పుడు మద్యం టెండర్లు జరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వాటిని దూరంగా పెట్టుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల కష్టాలను దగ్గరగా చూసిన వ్యక్తి కనుకనే వారికి రుణమాఫీ చేస్తున్నారని, అంతేకాకుండా గత ప్రభుత్వాలు చేయని విధంగా రైతులకు ఎక్కువ మొత్తంలో సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని, రైతు రుణమాఫీపై హర్షం వ్యక్తంచేస్తు, తీర్మానం చేశారు. సమావేశానికి ముందు ప్రొ. జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని సత్యనారాయణగౌడ్, సిఈఓ సురేష్, జడ్పీటిసిలు, ఎంపిపిలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయం నూతన కమిటీ ఎన్నిక

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్:** పట్టణంలోని 16వ వార్డులోని శ్రీ ముత్యాలమ్మ తల్లి(బేచిరాగ్‌మాదారం) దేవాలయ నూతన పాలక కమిటీ ఎన్నికను ఆ వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు సలిగంటి వీరేందర్, సలహాదారులు జటంగి వెంక టేశ్వర్లు, వాసుదేవరావు, శ్రీనివాస్, రవీందర్, గునగంటి వెంకటేశ్వర్లు, లింగయ్య, అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మంచికంటి హనుమంతరావు, వెంకన్న, ప్రధానకార్యదర్శి ఏడుకొండలు, కోశాధికారి ఆకారపు పరిపూర్ణ, సభ్యులు ధరావత్ అజయ్, రాజు, జలంధర్, ఉపేందర్, అంబే ద్కర్, అన్నపూర్ణ, దేవానాయక్ తదితరులను ఎన్నుకున్నారు.

# సాంబ శివుని జయంతి వేడుకలు



**తిరుమలగిరి ఆగస్టు 06 మనం న్యూస్:** మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కొనపురి సాంబశివుడు 56వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ అధ్యక్షుడు పయ్యావుల వెంకన్న, కడెం మల్లయ్య, యాదగిరి, లింగయ్య, సోమయ్య, లింగయ్య, మల్లయ్య, స్వామి, కిరణ్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలి

## – సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్



**హుజూర్‌నగర్,ఆగస్టు6,మనంన్యూస్:** దేశంలో మణిపూర్ లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... మణిపూర్‌లో జరిగిన అమానుష ఘటనలకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. బీజేపీ పాలనలో దేశ వ్యాప్తంగా మహిళలపై, దళితులపై దాడులు నిరంతరం జరుగుతున్నాయన్నారు. మతోన్మాధం పేరుతో బీజేపీ పాలనలో జరుగుతున్న మారణహోమాన్ని ఆపాలని వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు యల్లావుల రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సహకార సంఘం కమిటీ ఎన్నిక



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 06 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో ఆదివారం కల్లుగీత కార్మిక సహకార సంఘం నూతన కమిటీని ఏ క గ్రీ వ ంగా ఎన్నుకున్నారు. ఈ సంఘం జిల్లా అధ్యక్షుడుగా రాపర్తి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఎల్లారి గోవింద్, కార్యదర్శి గునగంటి కృష్ణ, సభ్యులుగా కెక్కిరేణి సత్యనారాయణ, ఐతగాని జనార్దన్, బొమ్మగాని చిన్న మారయ్య, పొడిశెట్టి వెంకన్న, ఎల్లగిరి లక్ష్మమ్మ, కప్పల శశిరేఖ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ..... సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని, గౌడ కులస్తుల పెద్దల సహాయ సహకారాలను తీసుకుని ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఎన్నికల అధికారి నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులను రెగ్యులర్ చేయాలి



**హుజూర్‌నగర్,ఆగస్టు6,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని జీపీ కార్మికులను తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు ఆదివారంకు 32వ రోజుకు చేరాయి. సీఐటీయూ నాయకులు జీపీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియ మించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమాజానికి దిక్సూచి ఆచార్య జయశంకర్

## – ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు





**హుజూర్‌నగర్,ఆగస్టు6,మనంన్యూస్:** మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం తెలంగాణ సిద్దాంతకర్త ప్రొపెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి పాల్గొని ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సంరద్భంగా ఆమె మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ ఉద్యమ సిద్దాంత కర్త ఆచార్య జయశంకర్ జీవితం నేటితరం సమాజానిక ఆదర్శమన్నారు. ఆచార్య జయశంకర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ యాకూబ్‌పాషా, కౌన్సిలర్ కేఎల్ఎన్‌రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో... తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలలో డిప్యూటీ తహశీల్దార్ సుధా, ఆర్ఐలు షరీఫ్, సూర్యనారాయణ, వీఆర్ఏలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఫ్రెండ్‌షిప్ డే వేడుకలు





**హుజూర్‌నగర్, ఆగస్టు6,మనంన్యూస్:** స్నేహితుల దినోత్సవ వేడుకలను పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవిభవన్‌లో యోగా గురుజీ తమ్మన నర్సింహరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనుష్టాంగ యోగా శిక్షణ శిభిరంలో స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించిన దాని ప్రావుఖ్యతను వివరించారు. అనంతరం ఒకరికిఒకరు ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ కట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్, ధరావత్ నవీన్‌నాయక్, దుగ్గి ఉషశ్రీ, ముడుంబై దామోదరచార్యులు, జానకి రాములు, గుండా నర్సింహరావు, అష్రఫ్, శ్రీనివాసచారి, ఓపెన్ ఐస్ సోసైటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రెండ్‌షిప్ డే వేడుకలలో స్నేహితులంతా పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సులువ శ్రీను, చంద్రశేఖర్, సోసైటి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొపెసర్ జయశంకర్‌సార్ జన్మదిన వేడుకలు





**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు06(మనం న్యూస్):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఆమె మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మబ్రహ్మచారాన్నరు. ఆనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపీవో సందీప్, సీనియర్ అసిస్టెంట్ రాజు, జూనియర్ అసిస్టెంట్ నవీన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**నాగారంలో..........**

జయశంకర్‌సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసదర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన గొప్పవ్యక్తన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో జి. శోభారాణి, సూపరిటెండెంట్ ముత్తయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకన్న, ఈపంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు చింతల సురేష్, జి. రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దరు మృతికి పలువురు నివాళులు



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు06(మనం న్యూస్):** ప్రజా గాయకుడు గద్దరు మృతి చెదండంతో వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గాయకుడు గద్దరు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈసందర్బంగా పలువరు మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు విప్లవోద్యమంతో పాటు ప్రజా ఉద్యమాలలో సాంస్కృతిక ఉద్యమాన్ని రగిలించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బుల్లెట్‌లను సైతం లెక్కచెయకుండా అలుపెరగని ప్రజా యుద్ధ పోరాట యోదుడు గద్దరన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు గోపినాథ్, దర్శినపల్లి కృష్ణమూర్తి, శ్రీకాంత్‌గౌడ్, దడిపల్లి వెంకట్, కొలిశెట్టి యాదగిరి, భద్రబోయిన శ్రీను, మామిడి వీరయ్య, లక్ష్మణ్, మచ్చగిరి పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఘనంగా పుట్టిన రోజు వార్షికోత్సవ వేడుకలు.. ఎంపీపీ శ్రీవిద్య రాజు



**మాడుగులపల్లి ఆగస్టు 6 ( మనం న్యూస్ ) :** మాగులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ విద్య రాజు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆగష్టు 6, 1934న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేటలో జన్మించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మబ్రహ్మచారి గా జీవించారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని ఉందని తరుచుగా చెప్పిన జయశంకర్ 2011, జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు.

**అభ్యసనం, ఉద్యోగప్రస్థానం:**
ఆగస్టు 6, 1934 న వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలం అక్కంపేట లో జయశంకర్ జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంతరావు. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మబ్రహ్మచారి గా మిగిలిపోయారు. బెనారస్, అలీగఢ్ విశ్వవిద్యాలయాలనుంచి ఆర్థికశాస్త్రంలో పట్టా అందుకున్న జయశంకర్ ఓయూలో పీహెచ్‌డీ చేశారు. 1975 నుంచి 1979 వరకు వరంగల్ సీకేఎం ప్రిన్సిపాల్‌గా పనిచేశాడు. 1979 నుంచి 1981 వరకు కేయూ రిజిస్ట్రార్‌గా, 1982 నుంచి 1991 వరకు సీఫెల్ రిజిస్ట్రార్‌గా, 1991 నుంచి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పనిచేశారు.

**ఉద్యమ ప్రస్థానం:**
1969 తెలంగాణా ఉద్యమంలో జయశంకర్ చురుగ్గా పాల్గొన్నారు. అంతకుముందు 1952లో నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్-ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో కూడా పాల్గొన్నారు. 1954లో తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చారు. 2001 నుంచి కె.చంద్రశేఖరరావుకుసలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పలు పుస్తకాలు రాశారు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశారు. "ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలి" అని అనేవారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరుమార్చి ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా పేరుపెట్టబడింది. అలాగే 2016 అక్టోభరు 11న తెలంగాణలో కొత్తగా ఏర్పాటుచేసిన 21 జిల్లాలలో ఒక జిల్లాకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా నామకరణం చేయబడింది అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దండ జితేందర్ రెడ్డి , మరియు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ ద్వారా ఉచిత భోజనాలు



**మాడుగులపల్లి ఆగస్టు 5 ( మనం న్యూస్ ) :** మాడుగులపల్లి మండల పరిధి కుక్కడం గ్రామానికి చెందిన వడ్డేపల్లి వెంకయ్య గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ ఎం.పీ.టీ.సీ. పుట్టపద్మ ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ వారికి సమాచారం ఇయ్యగా వెంటనే ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ స్థాపకులు స్పందించి. వచ్చిన బంధువులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల అండ



**బీబీనగర్: ఆగష్టు6, (మనం న్యూస్) :** మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన తిరుమని అంజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వారిది నిరుపేద కుటుంబం కావడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజమ్మ కుటుంబ సభ్యులకు అండగా నిలిచి, ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులను అందజేసి తమ దాతృత్వం చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ 50కిలోల బియ్యం, 5 లీటర్ల వంట నూనె ఇవ్వగా, స్థానిక వార్డు సభ్యుడు సిద్దగోని గౌతమి శ్రీకాంత్ రూ. 2వేలు, బుయ్య సంతోష్ గౌడ్ రూ. 2 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాఘవపురం గ్రామ సర్పంచ్ రక్తని స్వప్న కృష్ణ,ఉపసర్పంచ్ మంగమ్మ చంద్రయ్య,వార్డ్ సభ్యులు కొమ్ము మల్లేష్,కో ఆప్షన్ డోనార్ బందారి వెంకటస్వామి,కోర్ని కిష్టయ్య, పబ్బతి రవి,బందారి శ్రీనివాస్, అంబటి కిషన్, అంబటి నాగేష్, అంబటి భూపాల్, అంబటి మహేష్, కొమ్ము మధు, తెలజూరి మధు, సిద్దగోని రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు అంతా కలిసికట్టుగా పని చేయాలి

**- పార్టీ రాష్ట్ర నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్**



**బీబీనగర్: ఆగష్టు6, (మనం న్యూస్):** పార్టీ శ్రేణులంతా ఒక్కటై రానున్న ఎన్నికల్లో భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్ అన్నారు. ఆదివారం బీబీనగర్ మండల కేంద్రంలోని పి ఆర్ జి గార్డెన్ లో పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీ టికెట్ ఎవరికి వచ్చిన ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలకృష్ణ గౌడ్, పెంటయ్యగౌడ్, ఆగమయ్య గౌడ్, తాళ్ల శీను, వెంకటేష్, తాళ్ల జంగయ్య, వాసుదేవ రెడ్డి, రాజేందర్ నాయక్, బుచ్చి రాములు, జాంగిర్, శ్రీకాంత్, మండల గ్రామశాఖ అధ్యక్షులు సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బొక్క జైపాల్ రెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం



**బీబీనగర్,ఆగష్టు6,( మనం న్యూస్):** మండలంలోని పడమటి సోమారం గ్రామానికి చెందిన ఎర్రుల వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకయ్య కుటుంబ సభ్యులు నిరుపేదలు కావడంతో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించి తన వంతు సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేశాడు. ఇట్టి నగదును ఆదివారం స్థానిక టిఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ ఆల్వ వీరారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ బలవంత రెడ్డి, మాజీ ఎంపీటీసీ బొమ్మగోని ప్రతిభ బస్వయ్య గౌడ్, వార్డు సభ్యులు జెమ్మిగారి మధు, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బుర్రి బిక్షపతి, ఎస్ ఎం సి చైర్మన్ గందు అంజయ్య, నాయకులు బద్దం బిక్షపతి, ఏర్పుల కుమార్, జమ్మిగారి జనార్దన్ పాల్గొన్నారు.

## స్నేహితుడికి స్నేహ హస్తం అందించిన మిత్రుడు సంజయ్ దాస్ గౌడ్



**చిట్యాల, ఆగస్ట్ 6(మనం న్యూస్):** అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడు కర్రే లింగస్వామికి రూ.25 వేలు ఆర్థిక సాయంచేసిన బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్. స్నేహితుల దినోత్సవం రోజున తనతో చదువుకున్న పదవ తరగతి స్నేహితుడు కర్రె లింగస్వామి అనారోగ్యం తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత కూనూరు సంజయ్ దాస్ గౌడ్ తన స్నేహితుని ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితి తెలుకొని, కుటుంబ సభ్యులతో మాట్లాడి అధైర్య పడొద్దు అని ధైర్యం చెప్పినాడు. రూ.25 వేలు ఆర్థిక సహాయం చేసినాడు. ఆరోగ్య పరిస్థతిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం ద్వారా వైద్యానికి అవసరమైన ఆర్థిక సాయం ఎల్వోసి ద్వారా అందిస్తానని తన స్నేహితుని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చి ధైర్యం చెప్పినాడు.ఆయన వెంట స్నేహితులు సూరేపల్లి సూర్యనారాయణ, పిట్ల దుర్గయ్య తదితరులు ఉన్నారు.

## జయశంకర్ 89 వ జయంతి ఉత్సవం కార్యక్రమం



**త్రిపురారం, ఆగస్టు 6 (మనం న్యూస్) :** త్రిపురారం మండల కేంద్రంలో 89 వ జయంతి ఉత్సవం కార్యక్రమం శ్రీ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ గ నమ్మిన సిద్ధాంతం కోసం జీవిత చరమాంకం వరకు తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రధాతగా తెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయితేనే బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఆశించిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 89 వ జయంతి కార్యక్రమము తేది:06.08.2023 నాడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉదయము గం:10.30 ని.లకు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించనైనది. ఇట్టి కార్యక్రమానికి మండల అధ్యక్షులు శ్రీమతి అనుముల పాండమ్మ ,మండల కో-అప్షన్ మెంబర్ శ్రీ షేక్ హుస్సేన్ మరియు %వీూా% శ్రీ దూపాటి బిక్షం రాజు, సీనియర్ అసిస్టెంట్ శ్రీ తాటి శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ శ్రీమతి నాయని మాధవి లత, కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీ కలకొండ శివ, శ్రీమతి యం.మంజుల మరియు కార్యాలయ సిబ్బంది హాజరు కాబడినారు.

# ధరణి పోర్టల్ ను రద్దు చేయాలి:డాక్టర్ అంజి యాదవ్



**కోదాడ,ఆగష్టు 06మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల నుండి మిగులు భూములను దోచుకోవడానికి ధరణి పోర్టల్ అనే స్కీముని తీసుకొచ్చిందని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. ఆదివారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమంలో భాగంగా చిలుకూరు మండల పరిధిలోని జెర్రిపోతుల గూడెం ఆచర్లగూడెం,చెన్నారి గూడెం, బేతవోలు గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పోర్టల్ తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వన్ స్ట్రోక్ వన్ కరప్షన్ వన్ ఫ్యామిలీ గా మిగిలిందని అన్నారు.తెలంగాణలో ఉన్న భూములు అన్ని ప్రొహిబిటెడ్ కేటగిరి లో పెట్టి కేసీఆర్ తన గుప్పెట్లో పెట్టుకున్నాడు అని అన్నారు.భూముల మీద సర్వహక్కులు కేసీఆర్ కే ఉండాలని వీఆర్వో వ్యవస్థను తీసేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు.ధరణి పోర్టల్ అనేది స్కీం కాదు ఒక స్కాం అని అన్నారు.గ్రామాలలో పేద ప్రజలు సాదాబైనామాల మీదనే భూమి క్రయ విక్రయాలు జరపటం తెలంగాణలో ఆనవాయితీ.ఈ సాదా బైనమాలకు అమ్మినవారు, కొన్నవారు కట్టుబడి ఉంటారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లో ఈ అగ్రిమెంట్లపై కొన్న భూములు ఉండే అవకాశం లేదు ప్రభుత్వం ధరణిలో లేని భూములను స్వాధీనం చేసుకోవడం అంటే రైతుల యొక్క భూములను గుజ్జుకోవడమే అని అన్నారు.ఈ ధరణి పోర్టల్ వలన రెవెన్యూ సమస్యలకు భూ తగాదాలకు దారితీస్తుంది గతంలో ఎన్నడూ లేని విధంగా ఈరోజు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రైతులకు వ్యతిరేకంగా ఉందని ధరణిపై పెద్ద ఎత్తున రైతు నిరసన వ్యక్తం చేస్తున్నారన్నారు.ధరణి ద్వారా మిగిలిన భూములను ముఖ్యమంత్రి కుటుంబం వేల ఎకరాలు కబ్జా చేయడానికి తీసుకొచ్చిన స్కీమే ధరణి పోర్టల్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,మట్టయ్య యాదవ్, రవి, కోటయ్య,రాముడు,శివ,తోట కమలాకర్,వెంకటేష్ బాబు,జానకి రాములు, శంకర్,నవీన్,కతిమాల వెంకన్న, చంద్రకళ, గౌతమి,కళావతి మాలోవత్ బాలు,అయ్యప్ప, అప్పారావు,ఎలుగూరి సైదులు గౌడ్ బాణావత్ రాజా,సాయి,సంతోష్ ,గోపి,చిన్న బుజ్జి, స్రవంతి, బాలి లక్ష్మి, సునీత, రమణి, నవీన్, అభినవ్, పవన్,నందు,చంటి తదితరులు పాల్గొన్నారు.

# మాల్ మార్కెట్ చారిత్రాత్మకం

**-రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ గారు**
**-ముఖ్యమంత్రి కేసీఆర్ గారితోనే వ్యవసాయ మార్కెట్లు అభివృద్ధి**
**-మార్కెట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి**
**- దేవరకొండ ఎమ్మెల్యే,నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రవీంద్ర కుమార్**





**చింతపల్లి ఆగస్టు 6(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మాల్ మార్కెట్ చారిత్రాత్మకం అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం చింతపల్లి మండలం గొడకొండ్లగ్రామంచాయతీ పరిధిలోని వేంకటేశ్వరనగర(మాల్) .2.25కోట్లతో నిర్మించిన కూరగాయల సముదాయాల(షటర్స్)ను మునుగోడు ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....రైతు బాంధవుడు సీఎం కేసీఆర్ గారు అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారితోనే వ్యవసాయ మార్కెట్లు అభివృద్ధి చెందుతున్నాయి అని ఆయన అన్నారు.మార్కెట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదన్నారు. రైతుల కోసం రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశపెట్టామని తెలిపారు. గతంలో వ్యవసాయం దండగా అంటే స్వరాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. రైతు బంధు పథకం ద్వారా రెండు పంటలకు పెట్టుబడి సహాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే వారు, కానీ తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతల కష్టాలు తీరాయన్నారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీష్, ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, జడ్పీటీసీ %ూం% రెడ్డి, మర్రిగుడెం ఎంపిపీ మెందు మోహన్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి,రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్ రావు, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవిశ్రీనివాస్,మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు గుర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,మాస భాస్కర్,బి.సి సెల్ అధ్యక్షులు అందేకార్ అశోక్,యస్టి సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రం యాదవ్, రమేష్ నాయక్, బాదేపల్లి పులిరాజు,బాదేపల్లి నిరంజన్,పూల యాదయ్య,ముద్దం జోగయ్య,శిమర్ల కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# కుంభంని కలిసిన మాదారం బీఆర్ఎస్ నాయకులు

**బీబీనగర్ : ఆగస్టు6, (మనం న్యూస్):** మండలంలోని మాదారం, మాదారం తండా గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు ఆదివారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ని ఘనంగా సన్మానించి, పార్టీలో చేరినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ మదన్ నాయక్, మాదారం సర్పంచ్ బొక్క అలివేలు రాంరెడ్డి, మాజీ సర్పంచ్ లింగ్యా నాయక్, నాయకులు కాంతయ్య, రాజయ్య నాయక్, పాండు నాయక్, నరేందర్ నాయక్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## సుధాకర్ అన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయం



**బీబీనగర్: ఆగస్టు 6, ( మనం న్యూస్):** మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన పాండాల రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆదివారం స్థానిక సర్పంచ్ బొర్ర సంతోషా రమేష్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, సుధాకర్ అన్న ట్రస్టు ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర సుజాత గండయ్య, నాయకులు ఎరుకల దర్శన్, బ్రహ్మచారి, పాండాల సురేష్, కోట్ల వెంటేష్, రొంపి ఆనంద్, పాండాల సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఘన నివాళి



**నాగార్జునసాగర్ ఆగస్టు 6 మనం న్యూస్):** నాగార్జునసాగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ లోని విలేకర్లు విజయ్ విహార్ ఆవరణలో గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. గద్దర్ మరణం బడుగు బలహీన వర్గాలకు దారి చూపిన మహోన్నత వ్యక్తి మరణం తీరని లోటని టీయూడబ్ల్యూజే నాగార్జునసాగర్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ నామ లింగయ్య తెలిపారు.బడుగు బలహీన వర్గాల కోసం, దళితుల పక్షాన నిల్చొని తన ఆట పాటలతో చైతన్యం నింపి , తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దై 'అమ్మ తెలంగాణ మా' అని నినదించి , తానే ఒక ఉద్యమ పాటలా నిల్చున్న గద్దర్ నిష్క్రమణ బాధాకరం. జోహార్ ప్రజాయుద్ధ నౌక. నువు పాడిన పాటల్లో విప్లవ బావుటావై నిత్యం ఎగురుతూనే మనుషుల మదిలో చిరస్థాయిగా నిలబడి ఉంటారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కుకూడాల మల్లికార్జున రావు, యానక శ్యాం కుమార్,రమణ, వెంకటసుబ్బయ్య,కనకరాజు, విజయ్ కుమార్, రవి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి



**చండూర్, ఆగష్టు 6( మనం న్యూస్ ) :**

తెలంగాణ సాధన వ్యూహకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఈ రోజు చండూర్ మున్సిపాలిటీలోని పార్కు వద్ద పట్టణ అధ్యక్షులు భూతరాజు దశరథ ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి వెంకన్న, పట్టణ యూత్ అధ్యక్షులు మొగుదాల వెంకన్న, తేలు కుంట్ల చంద్రశేఖర్, నెల్లూరు శ్రీను, దోటి చంద్రశేఖర్, పున్న సైదులు, మర్రి మల్లేష్, అబ్దుల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**–హాజరైన ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి**
**– హాజరైన ప్రజా సంఘాల నాయకులు**
**– ఎస్పీ కార్యాలయం హాజరైన ఎస్పీ అపూర్వరావు**



**నల్గొండ –ఆగస్టు 6 (మనం ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర కోసం అనునిత్యం పరితపించి మన ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి సాటి మళ్లీ దశ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన ఆశ్చర్య కొత్తపల్లి జయశంకర్ సార్ 89వ జయంతి వేడుకలను ఆదివారం నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలోని మీ సేవ కేంద్రం పక్కన గల ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో కేసీఆర్ కు దిశా నిర్దేశం చేసిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక జరగాల్సిన పనుల గురించి కేసీఆర్ ప్రొఫెసర్ జయశంకర్ తో అనేక చర్చోప చర్చలు గావించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములో**
జయశంకర్ సార్ జయంతి సందర్భంగా జెడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి కార్యదర్శి సిబ్బందితో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో యన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, పి ఆర్ ఉప ముఖ్యకార్యనిర్వాహక ఇంజనీర్ నాగయ్య, పంచాయతీ రాజ్ మినిస్టిరియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పు రాంబాబు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొనారు.

**జిల్లా కలెక్టర్ కార్యాలయం లో**
జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్,తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్,అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ సమాజానికి స్ఫూర్తి ప్రధాత అని అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వయం పాలన కోసం జీవితాంతం పాటు పడ్డారని ఆయన తెలిపారు. లిసాహిత్య అకాడమీ ప్రచురించిన పుస్తకాలు ఆవిష్కరణ తెలంగాణ సాహిత్యాన్ని భవిష్యత్తు తరాలకు అందించడానికి సాహిత్య అకాడమీ కృషి చేస్తుంది అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాహిత్య అకాడమీ ప్రచురించిన డా. దామెర రాములు రచించిన "నేను సావిత్రిబాయి పూలే మాట్లాడుతున్నాను", వన పట్ల సుబ్బయ్య రచించిన బహుజన బావుటా దీర్ఘ కావ్యం" అనే రెండు పుస్తకాలను అదనపు కలెక్టర్ల తో కలసి ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సి. అభివృద్ధి సంక్షేమ అధికారి ఖాజా నజీం అలీ అప్సర్,బి.సి.స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.విజయ్ కుమార్,కలెక్టరేట్ పరిపాలన అధికారి మోతీలాల్, తదితరులు పాల్గొన్నారు.

**ఎస్పీ కార్యాలయంలో**
జయశంకర్ సార్ జయంతి వేడుకలు సందర్భంగా జిల్లా ఎస్పీ అపూర్వరావు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా, స్వరాష్ట్ర సాధన కోసం తన చివరి శ్వాస వరకు పోరాడినాడని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.బి డిఎస్పీ సోమ్ నారాయణ్ సింగ్, నల్లగొండ డిఎస్పీ శ్రీదర్ రెడ్డి,సిఐలు 2 టౌన్ సి.ఐ పి.యన్.డి ప్రసాద్,1 టౌన్ సిఐ సత్యనారాయణ, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ కొండల్ రెడ్డి,ఆది రెడ్డి, శ్రీను,ఆర్.ఐ హరిబాబు,యస్. ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధ నౌక కు ఘన నివాళులు



**వలిగొండ, ఆగస్టు 6 (మనం న్యూస్):**
వలిగొండ మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న ఫోటోకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఫ్రంట్ మండల అధ్యక్షుడు రాపోలు పవన్ కుమార్ మాట్లాడుతూ అలుపెరగని తెలంగాణ ముద్దుబిడ్డ విప్లవ కళాకారుడు పోరాట ధీరుడు పాలకులకు హర్రర్ బలిసినోళ్ల కు టెర్రర్ పేదలకు ఖద్దర్ ప్రజా పోరాటాలకు బాసటైన ప్రజా ఉద్యమాలకు టైగర్ అని వారు అన్నారు. బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ లింగం, కొండూరు సత్తయ్య, పోలేపాక బిక్షపతి, ఈసం రాజు, గర్దాస్ మనోహర్, బొంగు నరసింహ, క0చనపల్లి స్వామి, కలిమెరా నరేష్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

## మంగాపురం వాసికి డాక్టరేట్



**వేములపల్లి, ఆగస్టు6( మనం న్యూస్):**
మండలంలోని మంగాపురం గ్రామానికి చెందిన మద్దిరాల మోహన్ రెడ్డి తనకు డాక్టరేటును కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ పి. మల్లారెడ్డి ప్రకటించినట్లు ఆదివారం తెలిపారు. తనకు ఈ అవార్డు' రీజనల్ మూమెంట్స్ అండ్ ఓటింగ్ బిహేవియర్ ఏ స్టడీ ఇన్ నిజామాబాద్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై కేయూ రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రారెడ్డి పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశానన్నారు. మోహన్ రెడ్డి ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి వరకు చదివి ఇంటర్, డిగ్రీ, పీజీ వరకు జెఎంరెడ్డి, శాంతినికేతన్ కళాశాలలో విద్యను అభ్యసించారు. మోహన్ రెడ్డికి డాక్టరేట్ రావడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు, మండలంలోని తన స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## గద్దర్ మృతి పట్ల తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు షానూర్ సంతాపం

**భువనగిరి, ఆగస్టు 6 (మనం న్యూస్):**



ప్రముఖ కవి, ప్రజా గాయకులు గద్దర్ మృతి పట్ల తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గద్దర్ గా పేరొందిన విఠల్ కవిగా, గాయకుడిగా ఆట, పాటలతో లక్షలాది మంది అభిమానాన్ని సంపాదించుకున్నారని, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప వ్యక్తి అని అన్నారు. గద్దర్ అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. గద్దర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరా లని భగవంతున్ని ప్రార్థించారు.

## శాస్త్రీయ దృక్పథం ఉన్న సమాజమే వికసిస్తుంది

**నాగార్జునసాగర్, ఆగస్టు 6 మనం న్యూస్):** నాగార్జునసాగర్ హిల్ కాలనీ విజయ విహార్ అతిథి గృహం నందు ఏర్పాటుచేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు పత్రికా ముఖంగా పాల్గొని మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం ఉన్న సమాజమే వికసిస్తుందని అక్కడ ప్రజలు సమానత్వంతో జీవిస్తారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి, ఆర్.టి.ఐ మాజీ కమిషనర్ కట్ట శేఖర్ రెడ్డిలు అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా మాజీ నాయకుల ఆత్మీయ సమ్మేళనం నాగార్జునసాగర్ విజయ విహార్ లో ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అశాస్త్రీయత మూఢనమ్మకాలు వంటివి ఎప్పటికీ సమాజానికి మంచివి కావన్నారు. విద్యార్థి దశలో చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అంటూ సమసమాజ స్థాపనకు కృషిచేసి ఇప్పుడు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు ఒకచోట చేరడం ఆనందదాయకం అన్నారు. తమ ఉద్యమ స్ఫూర్తి పోరాట అనుభవాలు నేటి తరం విద్యార్థి నాయకులకు అందజేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యను అశాస్త్రీయత వైపు మళ్లిస్తోందని దీని పట్ల ప్రతి విద్యార్థిని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రస్తుత విద్యార్థినేతలది మరియు మాజీ నాయకుల పై కూడా ఉందని వారు ఉద్ఘాటించారు. రాష్ట్రంలో దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలను అధ్యయం చేయాలని సూచించారు. దేశంలో హింస ద్వేషం పెట్రేగిపోతున్నాయని వాటిని నివారించి మనుషుల మధ్యల ఆత్మీయత ప్రేమ పరస్పర గౌరవభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజాస్వామిక లౌకిక వాదశక్తులను ఒక తాటిపైకి తీసుకురావాలని కోరారు. రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. కట్టా శేఖర్ రెడ్డి జెండాను ఆవిష్కరించి సమావేశాన్ని ప్రారంభించారు. ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, ఆహ్వాన కమిటీ చైర్మన్ శ్రీనివాస్, కో చైర్మన్లు మెగావత్ సీతారాం, రమావత్ రాజేష్, రమావత్ మల్లికార్జున్, కట్ట వెంకటరెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్ శ్రావణ్ కుమార్ పల్ల దేవేందర్ రెడ్డి, తిప్పర్తి మహేష్, రాంపల్లి తిరుమలేష్, వేముల రాజు, సతీష్, యాదయ్య, వెంకన్న, రాజారాం, వెంకటేష్, శ్రీను నాయక్, హరికృష్ణ, కిషన్ హేమ్ల తదితరులు పాల్గొన్నారు




## గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర గిడ్డంగుల మాజీ చైర్మన్ మందుల సామెల్



**మోత్కూర్, ఆగస్టు6( మనం న్యూస్):**
అనారోగ్యంతో మృతి చెందిన బహుజన పోరు బిడ్డ గద్దర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ మందుల సామెల్ అన్నారు మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద ఆదివారం రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కూరెల్ల ఉప్పలయ్య, నల్ల నాగయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# కేజీబీవీ నూతన భవనం త్వరలో ప్రారంభానికి సిద్ధం

## –అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థినిలకు తీరనున్న కష్టాలు

**అడవిదేవులపల్లి,ఆగస్టు 6, (మనం న్యూస్ ):** నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 'ప్రాంగణంలో అరకొర వసతులతో అవస్థలు పడుతున్న కేజీబీవీ విద్యార్థినులకు సకల హంగులతో నూతన భవనం అందుబాటులోకి రానుంది దీనితో విద్యార్థినిలకు త్వరలో కష్టాలు తీరనున్నాయి. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీ పంలో 630 సర్వే నెంబర్లో 67 గుంటల భూమిలో కొత్త భవన నిర్మాణానికి తెలంగాణ విద్య సంక్షేను మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (టీఎస్ డబ్ల్యూఐ డీసీ) రూ.2.70 కోట్లతో 2020లో నిర్మాణం చేప ట్టింది.దీనికి మిర్యాలగూడ నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు శంకుస్థాపన చేసినారు.కరోనా తదితర కారణాలతో నిర్మాణం నత్తనడకన సాగింది. ప్లాస్టరింగ్, రంగుల పనులు పూర్తికాగా.. విద్యుత్, కలప పనులు కొనసాగుతు న్నాయి. బెంచీలు, తదితర సామగ్రి సమకూరాల్సి ఉంది. ప్రహరీ నిర్మాణం చేపట్టాల్సి ఉంది. పాఠశాలలో 6-10 తరగతుల్లో 250 మంది విద్యా ర్థినులు విద్యను అభ్యసిస్తుండగా వారికి సరిపడా అయిదు గదులు,కార్యాలయం గది, సిబ్బంది గది, డార్మెటరీకి 5 పెద్ద హాళ్లు, భోజన హాల్, వంటగది, గ్రంథాలయం, ప్రయోగశాల, ప్రొజెక్టర్ హాల్, 24 మరుగుదొడ్లతో పాటు విశాలమైన ఆటస్థలం అందుబాటులోకి రానుంది. సకల సౌకర్యాలతో చక్కని వసతులతో విశాలవంతంగా సుదరవనంతో తీర్చి దిద్దబడుతున్న కెజిబివి భవనం పూర్తి కావొస్తుడడం వలన సరియైన సౌకర్యలు లేక ఇప్పుడిదాకా ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలకు అతి త్వరలో కష్టాలు తీరనున్నాయి.



**ఇదీ ప్రస్తుత పరిస్థితి...**

పేద విద్యార్థినులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి మండల కేంద్రంలో ఒక కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ప్రారంభించాలని నిర్దేంచిన నేపథ్యంలో 2017లో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరు, ఏడు తరగతులతో కసూర్బా విద్యాలయాన్ని ప్రారంభించారు. 2018లో 8వ తరగతి అప్గ్రేడ్ చేసినప్పుడు 80 మంది విద్యార్థినులు ఉండేవారు. ప్రస్తుతం పదో తరగతి వరకు 250 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. గదులు సరిపడక పోవడంతో ఆదే ఆవరణలో ఉన్న మానవ వనరుల కేంద్రాన్ని కూడా ఉపయోగించుకుంటు వసతి గదులుగా వాడుకుంటూ అవస్థలు పడుతున్నారు. వారి అవసరా లకు సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్లు లేకున్నా... నూతన భవనంలోకి వెళితే ఇబ్బందులు తీరతాయన్న ఆశతో కాలం వెళ్లదీస్తున్నారు. నూతన భవనంలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి, విద్యార్థినులను నూతన భవనంలోకి తరలించేందుకు. చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు



**నెలాఖరు వరకు పూర్తి చేస్తాం : నాగలక్ష్మి, ప్రత్యేకాధికారిణి**

సరిపడా గదులు లేక విద్యార్థినులు ఇబ్బం దులు పడుతున్నారు. ఈ విద్యా సంవత్సరం లోనే భవనాన్ని ప్రారంభిస్తామని చెప్పినా ఆప్రక్రియ పూర్తి కాలేదు. ఉన్నతాధికారులకు విన్నవిస్తూనే ఉన్నాం. పెండింగ్ పనులు పూర్తి చేసి ఈ నెలాఖరు వరకు అప్పగిస్తామని అది కారులు చెబుతున్నారు.

## పెద్ద అడిశర్లపల్లి లొ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**పెద్ద అడిశర్లపల్లి**

**ఆగష్టు 06(మనం న్యూస్)** నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం విజయవంతంగా జరుపుకోవడం జరిగింది. 2002-2003 సంవత్సరం లొ ప్రగతి ఉన్నత పాఠశాలలో 10%ష్ట% క్లాస్ చదివిన విద్యార్థులు ఫ్రెండ్షిప్ డే సందర్భంగా కలుసుకోవడం జరిగింది. గత 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వడ్లపల్లి చంద్రారెడ్డి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఏ.శ్రీధర్ రావు, కే. శ్రీనివాన్, ఆర్. ఉషారాణి,సిహెచ్రవి,విద్యార్థులు, చక్రవర్తి, వెంకటరెడ్డి,మాధవరెడ్డి ,కే.లింగయ్య,కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల దినోత్సవం రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

### – గురువులను సన్మానించిన విద్యార్థులు



**మిర్యాలగూడ ఆగస్టు 6 (మనం న్యూస్) :** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986-88 సిఈసి గ్రూప్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. నాడు కామర్స్ బోధించిన కే.నరసింహులు లెక్చరర్ ను 36 సంవత్సరాల అనంతరం కళాశాలలో సన్మానించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ మంచి పౌరులుగా ఉద్యోగస్తులుగా వివిధ రంగాల్లో రాణించిన విద్యార్థులను అభినందించారు. మానవ విలువలను పెంపొందించాలని, మీ పిల్లలను సక్రమ మార్గంలో నడిచే విధంగా పెంచాలని, దేశభక్తిని బోధించాలని కోరారు. సుమారు 45 మంది పూర్వ విద్యార్థులు హాజరై తమ గత మధుర స్మృతులను గుర్తు చేసుకొని భవిష్యత్తులో కూడా తమ అనుబంధాలను కొనసాగించాలని ప్రసంగించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నరేందర్, చందు, నర్సోజి, రేపాల శ్రీనివాసు, శ్రీనివాస్ రెడ్డి, పాపయ్య, రేణుక, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి బాగు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### –రిటైర్డ్ లెక్చరర్ అక్కినపల్లి మీనయ్య

**నల్గొండ– ఆగష్టు 6 (మనం న్యూస్) :** జీవ వైవిధ్య రాష్ట్ర అధికార ప్రతినిధి పర్యావరణ ప్రేమికుడు,సురేష్ గుప్త, మరియు ఎన్జీ కాలేజ్ ఎకనామిక్స్ రిటైర్డు లెక్చరర్ డా" అక్కెన పల్లి మీనయ్య గారు పిల్లల తల్లి దండ్రులు లింగారెడ్డి, స్కూల్ ప్రిన్స్ పాల్ సీడ్ బాల్స్ విద్యార్థులు విశ్వదీప్ విద్యా పీ ట్ 6 వా తరగతి విద్యార్థులుచలోజు జశ్వంత్, చలోజు దీక్షిత, మణికంఠ చలోజూ హరిందర్ స్కూల్ విద్యార్థినీ,విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొనడం జరిగింది. డా " మీ నయ్య మాట్లాడుతూ ప్రకృతి బాగుకోసం మీరు చేస్తున్న కృషిని కొనియాడారు స్నేహితుల రోజున ,విద్యార్థుల, రాజకీయ నాయకుల పుట్టిన రోజున కేకులు వద్దు, చాక్లెట్ వద్దు పర్యావరణానికి సీడ్ బాల్స్ ముద్దు అని విద్యార్థులను అభినందించి సీడ్ బాల్స్ ను తన వెంట తీసుకొని పోయారు



## ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**భువనగిరి, ఆగస్టు 6 (మనం న్యూస్):** తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్, మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, బీఆర్ఎస్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, తెలంగాణ ఉద్యమ కారులు కొనపురి సాంబ శివుడి జయంతి సందర్భంగా భువనగిరి అమర వీరుల స్తూపం వద్ద మాజీ వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపూరి కవిత రాములు బీసీలకు రాజ్యాధికారం రావాలి అని,అన్ని పార్టీలకు బిసి లకు 50 శాతం రిజర్వేషన్ ఇయ్యాలని, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత రాములు అన్నారు.ఎమ్మెల్యే ఎంపీ సీట్లలో అన్ని పార్టీలు బీసీలకు 50% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కోనపురి సాంబశివుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా సాంబశివుని అభిమానులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోనపురి కవిత రాములు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరా ఫీడ్లు గడుస్తున్న నేటికీ బీసీలకు రాజ్యాధికారం రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చండూరు –ఆగస్టు 6 (మనం న్యూస్) :**చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1997 -98 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళ నాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు . నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. సన్మానించబడ్డవారిలో ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి , పరమేశం, నరసింహ, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి, భారతమ్మ తదితరులు ఉన్నారు. భవిష్యత్తులో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం తో పాటు తమ బ్యాచ్ లో ఎవరికైనా ఆపద వస్తే అంతా కలిసి ఆదుకోవాలని నిర్ణయించారు. ఆటపాటతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మా రెడ్డి నర్సిరెడ్డి కారింగు రాజు, తిరుమణి శ్రీను, బొమ్మ నరసింహ, రాహుల్ ,చిలుకూరి చంద్రశేఖర్, గంట సత్యనారాయణ , కిరణ్ కుమార్ ఇతర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ స్ఫూర్తితో మరింత అభివృద్ధి..!

### – 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు



**మిర్యాలగూడ ఆగష్టు 06(మనం న్యూస్) :** ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి కొనసాగించిన ఉద్యమ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని మరిన్ని అభివృద్ధి పనులు చేస్తున్నామని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక కాలనీలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్రవంతి శ్రీనివాస రావు మాట్లాడారు. ఇక్కడి వార్డులో ప్రజలకు ఏ ఆపద ఉన్న తమవంతుగా స్పందిస్తూ ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రాంత అభివృద్ధిని ఆకాంక్షించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎంతో చేసింది

**-23లో జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది**
**-దళితులకు అత్యంత రాజకీయంగా అవకాశాలు కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీనే**
**-దళిత బంధు పేరుతో దళితులను దగా చేస్తున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ**

**నల్గొండ– ఆగస్టు 6 (మనం ప్రతినిధి) :** నల్గొండ జిల్లా దళిత కాంగ్రెస్ సమ్మేళనం ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తరలివచ్చిన నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆదిమల్ల శంకర్ , రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన దళితులకు, దళిత బంధు ఇవ్వకుండా , ప్రభుత్వం టిఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే దళిత బంధు ఇవ్వడం జరుగుతుందని మండిపడ్డారు, టిఆర్ఎస్ కండువా కప్పుకుంటే దళిత బంధు ఇస్తామని ఆశ చూపి కాంగ్రెస్ పార్టీ నాయకులను, ఇతర పార్టీలకు చెందిన నాయకులను భయపెట్టి బి అర్ ఎస్ కండువాలు కప్పుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు ఇచ్చిందని గుర్తు చేశారు, చండూరు దళితులను దగా చేస్తున్న టిఆర్ఎస్ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజల మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దళిత బంధు, డబుల్ బెడ్ రూమ్ , మూడు ఎకరాల భూమి, ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, కౌన్సిలర్స్ బొజ్జ శంకర్, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు పెరిక వెంకటేశం, తిప్పర్తి మండల అధ్యక్షుడు జూకురి రమేష్, వైస్ చైర్మన్ కురుపాటి గణేష్, నల్గొండ మండలం అధ్యక్షుడు పేరిక మధు, కౌన్సిలర్ ఆనంద్, టౌన్ ప్రెసిడెంట్ బొజ్జ నాగరాజు, బుర్రి యాదయ్య , ఏర్పుల రవి, దళిత ఆత్మీయ సమ్మేళనానికి నియోజకవర్గం అధ్యక్షులు ,మండల అధ్యక్షులు ,మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**– ఎస్ ఎఫ్ ఐ మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్**

**మోత్కూర్, ఆగస్టు 6 (మనం న్యూస్) :** ఎస్.ఎఫ్.ఐ. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా ఆదివారం మోత్కూర్ మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ. మండల అధ్యక్షులు ఇంజ ప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యలు రోజు రోజుకు వి ఎ ్ రీ త ్ ం గా పెరుకుపోతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో విద్యా రంగంపై పూర్తి స్థాయిలో చర్చ చేసి విద్యా రంగానికి కావాల్సినటువంటి నిధులు విడుదల చేసి పేద, మధ్య తరగతి విద్యార్థులకు న్యాయం చేసి ఉన్నతమైన విద్యా, భోజనం అందించాలని అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేసుకోవడం జరిగింది నాయకులను అరెస్టు చేయడం ఆ ప్రజాస్వామ్యం అని అన్నారు.




# నెల రోజులుగా జ్వరాలతో అల్లాడుతున్న సోంపల్లి

## డెంగ్యూ జ్వరాలతో బాధపడుతున్న వైనం...

**బూర్గంపహాడ్, ఆగస్టు 6 (మనం న్యూస్) :** సుమారుగా 80 నుంచి 100 మంది డెంగ్యూ బారిన పడి ప్రాణభయాలతో కొట్టుమిట్టాడు తున్న వైనం సోంపల్లి గ్రామంలో నెలకొన్నది. ఇప్పటివరకు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా బూర్గంపహాడ్, మొరంపల్లి బంజర్ ప్రభుత్వ ఆసుపత్రుల డాక్టర్లు వ్యవహరిస్తున్నారని ప్రజలంటున్నారు. దీంతో ప్రాణభయంతో పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారుగా 80 నుంచి 100 మంది డెంగ్యూ బారిన పడి చేరారు. ఇంత దారుణమైన పరిస్థితిలో సోంపల్లి గ్రామ ప్రజలు ఉంటే కనీసం బూర్గంపహాడ్ మండల డాక్టర్లు ,సిబ్బంది ఎవరు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైనం నెలకొంది. ఇదే డెంగ్యూ జ్వరంతో సోంపల్లి గ్రామంలో ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. కనీసం మెడికల్ క్యాంపులు నామ మాత్రంగా నిర్వహించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సోంపల్లి గ్రామ ప్రజలను డెంగ్యూ భారీ నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**మాడుగులపల్లి ఆగస్టు 6 ( మనం న్యూస్ ) :** మాడుగులపల్లి మండల పరిధి చెరువు పల్లి గ్రామంలో సర్పంచ్ బొర్రా రాజు సైదమ్మ , సైదులు ఆధ్వర్యంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1969 తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ చురుగ్గా పాల్గొన్నారు. 1954 లో తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన ఫజల్ అలీ కమిషన్ కు నివేదిక ఇచ్చారు. 2001 నుంచి కె చంద్రశేఖర్ రావుకు సలహాదారుడుగా , మార్గదర్శుడిగా తోడ్పాటు అందించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పలు అవశ్యకతపై ఆయన పుస్తకాలురాశారు. తెలంగాణలోనే కాకుండా దేశంలోనే ఇతర ప్రాంతాల్లో విదేశాలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అవశ్యకత గురించి ప్రసంగాలు చేశారు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణకు అంకితం చేశారు. ఇప్పుడైతే నాకు ఓకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్లారా చూడాలి, తర్వాత మరణించాలి అని అనేవారు, తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి పేరు మార్చి ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా పేరు పెట్టబడింది. అలాగే 2016 అక్టోబర్ 11న తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేసిన 21 జిల్లాలు లో ఒక జిల్లాకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాగా నామకరణం చేయడం జరిగిందని ప్రసంగించారు. అనంతరం గ్రామపంచాయతీ భవనంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి రాజు భీమిరెడ్డి పెద్దిరాజు వెంకటేష్ సైదులు లింగయ్య శివ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ వసతి గృహాలను పర్యవేక్షించాలి

## అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్

**ఖమ్మం, ఆగస్టు 6(మనం బ్యూరో) :** సంక్షేమ వసతి గృహాలను అధికారులు తరచూ పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. ఆదివారం అదనపు కలెక్టర్ వైరా లోని ఎస్సి సంక్షేమ బాలుర హాస్టల్, తల్లాడ లోని బిసి సంక్షేమ బాలుర హాస్టల్, కొనిజర్ల లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా విద్యాలయాల ఆకస్మిక తనిఖీలు చేశారు. విద్యార్థుల సంఖ్య, హాజరు, భోజనం, పారిశుద్ధ్యం, పచ్చదనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. స్టడీ అవర్స్ పెంచాలని, ప్రతి విద్యార్థి పై దృష్టి పెట్టాలని, చదువులో వెనుకబడ్డ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. హాస్టళ్లలో కిచెన్, డార్మిటరీ, స్టోర్ రూమ్, టాయిలెట్ల వద్ద గల వసతులను పరిశీలించారు. స్టోర్ రూంలో నిల్వ ఉన్న బియ్యం, పప్పు దినుసులు, వంట నూనె ఇత్యాది సరుకుల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పౌష్టికాహారం అందుతుందా లేదా, డైనింగ్, బెడ్స్ వంటి సౌకర్యాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. సౌకర్యాల కల్పనలో ఎటువంటి లోటుపాట్లు ఉన్న సంబంధిత వార్డెన్ లపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులను పలకరించారు. అల్పాహారం, భోజనం రుచికరంగా ఉంటోందా, అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయా, విద్యాబోధన గురించి అడిగి తెలుసుకున్నారు. చక్కగా చదువుకోవాలని హితవు పలికారు. విద్యను ఆయుధంగా మలచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థినుల్లో స్ఫూర్తి నింపారు. విద్యార్థి దశలో కష్టపడితే జీవితాంతం సుఖపడ వచ్చని, కుటుంబ తలరాతను మార్చే శక్తి విద్యకే ఉందని ఆయన అన్నారు. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, సమయం వృధా చేయకుండా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

# ఆచార్య జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**– బీసీ రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్**



**మోత్కూర్, ఆగస్టు 6 (మనం న్యూస్) :** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫైసర్ ఆచార్య జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి బి.ఆర్.ఎస్.ఎస్.రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఆదివారం మోత్కూరు లో ఆచార్య జయశంకర్ సార్ 89 వ, జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వరాష్ట్రం లో కీలకపాత్ర పోషించిన జయశంకర్ సార్ మలిదశ ఉద్యమానికి నాటి ప్రతిపక్ష నేత కేసీఆర్ కు వెన్నంటి ఉండి తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, స్థానిక బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు లాధినేని సోమేశ్వర్ జినుకల వెంకన్న, బండారు స్వామి ఇటుకల రాజు, అల్లే యాదయ్య బొడ్డుపల్లి సతీష్, నాతి సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# జన హృదయాల్లో ప్రొఫెసర్ జయశంకర్

## జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజ్

**ఖమ్మం, ఆగస్టు 6(మనం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర స్వాప్నికుడిగా ఉద్యమ భావాజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అర్పించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ జన హృదయాల్లో నిలిచిపోతారని జిల్లా ప్రజాపరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ అన్నారు. ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జెడ్పి చైర్మన్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరువలేనిదని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ప్రొఫెసర్ జయశంకర్ పోరాడారన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచన విధానంలోనే తెలంగాణ పథకాలు ఉన్నాయన్నారు. ఆయన ఆశించినట్లుగానే తెలంగాణ లో పాలన సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ వి.వి. అప్పారావు, డిప్యూటీ సిఇఓ చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.